## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.25.11.2017.**

## <u>బోరుకు వున్న కరెంటు వైరును దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్</u>

### *వారి వద్దనుండి రూ.2 వేలు విలువ చేసే 25 మీటర్ల కరెంటు వైరు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధి, ఆత్కూరు, తెంపల్లి గ్రామము పోలాలలో బోరుకు వున్నటువంటి కేసింగ్ కరెంటు వైరును దొంగిలించిన ఇద్దరు నిందితులను ది.25.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.2 వేలు విలువ చేసే 25 మీటర్ల బోరు కేసింగ్ కరెంటు వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో..తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోటకు చెందిన తలారి ప్రవీణ్ కుమార్ (29), అదే గ్రామానికి చెందిన మర్రి రాజు (25) వీరిద్దరు స్నేహితులు కరెంటు పనిచేస్తారు చిన్న తనం నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి వారికి ఉన్నటువంటి వ్యసనాలను తీర్చుకొను నిమిత్తం దొంగతనం చేసి సులువుగా డబ్బులు సంపాదించ వచ్చునని వీరిద్దరు పోలాలో బోరుకు ఉన్నటువంటి కేసింగ్ కరెంటు వైరును దొంగలించి వాటిని అమ్మి తద్వారా వచ్చే వాటితో తమజల్సాలు తీర్చుకోవచ్చు అనుకున్నారు. ఈ క్రమంలో విజయవాడ, గన్నవరం, ఆత్కూరు, తెంపల్లి గ్రామం పోలములో బోరుకు ఉన్నటువంటి కేసింగ్ కరెంటు వైరును సుమారు 30 రోజుల క్రితం ఇద్దరు కలసి రాత్రి సమయంలో దొంగలించినారు. దొంగిలించిన కేసింగ్ కరెంట్ వైరును ఒన్‌టౌన్, పాత శివాలయం వీధిలో అమ్ముకుని వాటిద్వారా వచ్చే నగదుతో వారి వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నారు.

ఈ నేపథ్యంలో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో ఒన్‌టౌన్, పాత శివాలయం వద్ద దొంగిలించిన బోరుకు సంబందించిన కేసింగ్ కరెంటు వైరును అమ్ముటకు ప్రయత్నిస్తుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు వీరిని ది.25.11.17న అదుపులోకి తీసుకుని, వారి వద్దనుండి రూ.2 వేలు విలువ చేసే 25 మీటర్ల బోరు కేసింగ్ కరెంటు వైరును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --